Reg. No. 1118.
Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 25-1-43 * No. 262

విధ్వంసక చర్యలపట్ల విముఖత తెలుపుటతో కాంగ్రెసునాయకులను ప్రభుత్వం విడుదలచేయవలెను

పాస్పువా యుద్ధం

నేర్చుకొనవలసిన గుణపాఠం

జెనరలు పుకార్థరు వివరణ

లండను, జనవరి 24:—

పాపువాపల్ల నేర్చుకోతగిన గుణపాఠాలగూర్చి జనరలు మాక్కార్థరు నేడు ఈ క్రింది ప్రకటన గావించెను:—

ఇప్పుడు అంతమైన పాపువాయుద్ధములో ఘనసేవలకు విమానములుచేసిన సహాయం మింతగాదు. అన్నివిధముల అవి తోడ్పడెను. పాపువా మనుష్యులు నోరరాని కొండలతోను, అడవులతోను, సముద్రతీర ప్రాంతములతోను నిండియున్నది. ఈ కొండలనుండ, అడవులనుండ మనవిమానములనేమాసరులనుండి పదాతిదళములను, ఫిరంగిదళములను, ఆసుపత్రులను, ఇతర యంత్రసామగ్రిని చేరవేసెను. సైనికులు తక్కువగా నున్నప్రాంతములకు సైనికులను తీసికొనివెళ్లెను. గాయపడినవారిని ఆ ప్రదేశములనుండి యితరస్థలములకు పంపివేసెను. అనేక పండలమైళ్ల పర్యంతము, బాంబర్లు పగాతి దళములకు ఆపదకలుగకుండ రక్షించెను. పదాతిదళముల మార్గము సుకరమగునట్లు చేసెను. సముద్రతీర ప్రాంతములకు శత్రువులు రాకుండ చేసెను.

ఏకకాలమున విజృంభణ

ఒక ద్వీపమును జయించిన తరువాత మరియొక ద్వీపమువరకు నెట్లుబలపరచమని యిదివరలో తలచుచుంటిమి. కాని యిందువలన చాల ఆలస్యమగును. శత్రువుకు విపరీతము గాగుండును. యుద్ధము విముఖమై భావము లిప్పుడుమారుటకేశీఘ్రముగా నన్నిచోట్ల ఏకకాలమున విజృంభింప వీలగును.

గ్వెడాలు కెనారులో జపానుసష్టం

సాలనుమనీవులపై మిత్రవిమానదాడి

వాషింగటను, జనవరి 24:—

కాక్విలీ దీవిమీదను దెగాలీదీవిమీదను శనివారి 23 తేదీని అమెరికను విమానాలు బాంబులు వేసెను.

గ్వెడాలు కెనారులో జనవరి 20 తేదీ నాడు 22 తేదీవరకు జరిగిన పోరాటంలో 345 మంది జపానులైనికులు చంపబడిరి.

న్యూ జార్జియా దీవిలోని ముండావద్దనున్న జపాను విమానాశ్రయములమీద బాంబులు వేయబడెను. కెనాల్ సముద్ర ప్రాంతమీదకూడా మిత్రవిమానాలు బాంబులు వేసెను.

పశ్చిమజర్మనీపై విమానదాడి

జలాంతర్గాముల స్థావరంపై దెబ్బ

లండన్, జనవరి 24:—

నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు లోరియంటులో గల జర్మను జలాంతర్గాముల స్థావరమునుబాంబుచేసిన వని అధికారరీత్యా ప్రకటింపబడుచున్నది.

ఇరువు బాంబర్లు వేరొకజట్టు పశ్చిమ జర్మనీలో లక్ష్యాలపై బాంబు తీసెను. రెండు విమానాలు తిరిగి రాలేదు.

పెద్ద ప్రేలుడు బాంబులు చిచ్చు బాంబులు ఆర్. ఎ. ఎఫ్. విమానాలు పడవేసినట్లును అనేక పట్టణాలలో నష్టపోయినట్లును జర్మనురేడియో ప్రకటించెను.

ఈ అవష్టంభన గాంధిగారివల్లనే ఏర్పడినది

వారుసద్భావంతో పూనుకొంటేగాని ఇదితొలగదు

కాంగ్రెసువైఖరిపై జిన్నా తీవ్రవిమర్శ

బొంబాయి, జనవరి 24:—

నేడు సాయింకాలము బొంబాయిలోముస్లిం ఫెడరేషనుసభలో భారతముస్లిం లీగు అధ్యక్షుడు ఎం. ఏ జిన్నాగారు ఉపన్యసిస్తూ యిటులు చెప్పిరి

"ఇప్పుడు దేశములో రాజకీయముగాయేర్పడ్డ అవష్టంభనను తొలగించుటకు నీలకము జిన్నాగారిచేతిలోనే వున్నదిగనుక దీనిని తొలగించుటకు జిన్నాగారే పూనుకొనవలెను" అని. చాలమంది సూచనలను చేస్తున్నారు. ఇది నిజముకాదు. ఈకీలకము లేదు. దీనిని తొలగించవలెనని వారును మనపూర్వకముగా కోరిన యెడల వారు దీనిని నిశ్చయముగా వెంటనే తొలగించగలరు.

ఇవి కేవలం ప్రశంసావాక్యాలు

ఇంకను జిన్నాగారిట్లు చెప్పిరి:—

"కాంగ్రెసు నాయకుల నందరిని దొరతనమువారు చెరసాలలనుండి వెంటనే వదలవలెను. ఈ విషయములో ముస్లింలీగువారును జిన్నాగారును గట్టి ప్రయత్నమును చేయవలెను." అని మరికొందరు సూచించిరి. వీరిటులనుట నన్ను ప్రశంసించుటయే కాని దేశములోని స్థితిగతులు యిపుడెటులున్నదియు మనము పరిశీలించవలెను.

ముస్లిములపట్ల కాంగ్రెసు వైఖరి

గత యిరవై యేళ్లలోను భారత స్వపరిపాలనమును గురించి కాంగ్రెసువారి వైఖరి యిటులుండెనో అందరికిని తెలిసియేయున్నది.

"ముస్లింలీగుకును కాంగ్రెసుకును సమాధానము కుదురువరకును కాంగ్రెసువారు ప్రభుత్వముపట్లను ముస్లింలీగుపట్లను గూడ సాత్విక నిరోధపద్ధతి నవలంబించుట తప్పదు" అని 1942 సంవత్సరం ప్రారంభములో కూడ గాంధిగారనిరి.

"సాంఘికసమస్య పరిష్కారము కాకుండానే యుద్ధసమయములో సార్వజనిక సత్యాగ్రహమును జరుపుకొనెడి ప్రజాకలహము విధిగా కలుగును. ఇటులచేయుట ఆత్మహత్య చేసుకొనవలెనని ప్రజలను కోరుట నంటిదే. హిందువులకును, ముస్లిములకును సమాధానము కుదిరినదేగాని యిండియా కెన్నటికి సంపూర్ణస్వాతంత్ర్యం లభించదు" అని మరి పకసారి గాంధిగారు నుడివిరి.

గాంధిగారి అభిప్రాయాలలో మార్పు

ఇట్టి అభిప్రాయము గాంధిగారికున్నప్పుడు 8-8-42 తేదీని బొంబాయిలో భారత కాంగ్రెసు సంఘసభలో యిట్టి తీర్మానము వారాలమీద చంచుట యెందుకు జరిగినదో కాంగ్రెసువారు తమ పద్ధతిని ఆకస్మికముగాను పూర్తిగాను మార్చివేసిరి. "ఇండియాకు స్వాతంత్ర్యము వచ్చిన తరువాతనే హిందూముస్లిం సమస్యను పరిష్కరించవలెను. బ్రిటిషువారు వెంటనే యిండియాను వదలిపోవలెను." అని కాంగ్రెసువారు ప్రకటించుటవలన యిండియాలో దొరతనమువారు గూడ కాంగ్రెసు పట్ల తమ పద్ధతిని మార్చుకొనిరి. సమష్టి సత్యాగ్రహము నడపనియేయుటకు నాయకుల నదనిని చెరసాలలకు పంపిరి. కఠిన శాసనములను అమలులో పెట్టిరి.

గాంధిగారిదివరకు చెప్పినట్లు హిందూముస్లిం సమస్య పరిష్కరింపబడినదేగాని ఇండియాకు స్వాతంత్ర్యము లభించును.

హిందూమహాసభ వైఖరి

ఇండియాలోని జనసంఖ్యలో ముస్లిములసంఖ్య నాల్గవవంతు మాత్రమే అని హిందూమహాసభవారు రమచున్నారు. అన్నివిషయములలోను కేవలము జనసంఖ్యకే ప్రాముఖ్యతనిచ్చుటకువీలులేదు. ఇండియా ఒక ఉపఖండమేగాని ఒక దేశము కాదు. దీనిలో ముస్లిములు అత్యధికమైన శక్తిగల ఒక ప్రత్యేకజాతిగా నున్నారు.

దొరతనమువారు కాంగ్రెసువారి నిర్ణయమునకు బద్ధులగునట్లు చేయగల కొప్పశక్తి తమకున్నదని గాంధిగారికిని, కాంగ్రెసు సంఘమువారికిని గట్టి నమ్మకముండుటవలననే వారు తమ పద్ధతి నిటులు మార్చుకొనిరి. వారు ముస్లిములకును పూర్తిగా తృణీకరించుటకు మరికారణమును కనబడదు.

కాన్పూరుసమావేశం తీర్మానం

"ముస్లింలీగువారు మాతో చేరినను, చేరకపోయినను గూడ మేము ఇండియాకు స్వాతంత్ర్యమును సమకూర్చగలము." అనే తీర్మానమును యిటీవల కాన్పూరులో జరిగిన భారత హిందూ మహాసభవారి సమావేశములో ఆమోదించబడెను. కాంగ్రెసుకును, మహాసభకును ఉద్దేశములలో భేదమేమియును లేదు. హిందూదేశములో హిందువుల పరిపాలన యేర్పడినయెడల యిండియాలోనున్న ముస్లిములు దానికి లోబడియుండుటకెన్నటికిని అంగీకరించరు ఇండియాలోనున్న పదికోట్లమంది ముస్లిములను గూడ తిరగబాటు చేయుట నిశ్చయము. మహాసభగా రిట్టి తీర్మానము చేయుటవలన వీరు బ్రిటనులో భారత స్వాతంత్ర్యమునకు ప్రతికూలురుగా నున్నవారికి సహాయము చేసినవారు గూడనైరి.

"ముస్లింలీగుకును మహాసభకును సమాధానము కుదరదు గనక యిండియాకు స్వాతంత్ర్యము నిచ్చుటకు వీలులేదు." అని వీరిప్పుడు మరింత గట్టిగా చెప్పగలుగుచున్నారు.

బ్రిటిష్‌వారు ఇండియా వదలిపోయిన!

"కాంగ్రెసువారు కోరినప్రకారము బ్రిటిషువారు యిండియాను వదలిపోయిన యెడల హిందువులకు ముస్లిములకు సమాధానము కుదరవచ్చును. సమాధానము కుదరనియెడల ప్రజాకలహమును రక్తపాతమును విధిగా కలుగును" అని గాంధిగారే చెప్పిరి. హిందూమహాసభవారును కాంగ్రెసువారును తెలుపుచున్న మరతులప్రకారము సమాధానము కుదరదు. గనుక ప్రజాకలహమును రక్తపాతమును కలుగుటయే తటస్థించును ఈ స్థితిలో మరేదేశమువారైనను యిండియాను వశపరుచుకొనుటగూడ జరుగగలదు.

(రెండవ పేజి చూడుడు)

ఆస్ట్రేలియాకు ఉపద్రవము తగ్గలేదు

ఆస్ట్రేలియా నౌకాశాఖ మంత్రి ప్రకటన

సిడ్నీ, జనవరి 24:—

నౌకాశాఖ మంత్రి రిస్లీగారు నేడిచ్చిన ప్రకటనలో నిట్లు చెప్పెను:—

12 మాసముల క్రితముకంటె యిప్పుడు ఆస్ట్రేలియాకు ఉపద్రవము తగ్గలేదు. ఇది వరకుకంటె మనము యెక్కువ సంకీర్ణులమై యుండుటచేత, శత్రువు లిప్పుడు ఏప్రదేశములనాక్రమించుకొనుచున్నారో ఆప్రదేశములలోనే వారి సంచరగతిలేదు. మనము ఏమాత్రము ఆలస్యము జూపినను మహోపద్రవము వాటిల్లవచ్చును. మనదేశములో సామగ్రి ఉత్పత్తియగు ప్రధాన కేంద్రములపై దాడి చేయుటకు శత్రువులకల శక్తి తక్కువగనుని మన మెంతేగ్రహించి భావింపరాదు. దేశమునందలి సాధనసంపత్తి తగ్గచుండుటచేత, మనము గైకొనే ప్రతి సర్వము బాగుగా నాలోచించి గైకొనవలెను. నిజస్థితులను మన మెదుర్కొనుచున్నాము. మనము నాశము కాకుండ నుండవలసినచో ఈ కష్టముల నన్నిటిని మనము దాటవలసియున్నది.

హెహెహూపై విమానదాడి

న్యూ ఢిల్లీ, జనవరి 24:—

నిన్నరాత్రి (జన 23) ఆర్. ఏ. యఫ్. మారగాము బాంబర్లు మధ్యబర్మాలో హెహెహోయందలి జపానీయ విమానాశ్రయం మీద దెబ్బతీసెననిసమష్టి ఇండియా యుద్ధ కార్యాలయప్రకటన తెలుపుచున్నది.

నిన్న ఆర్. ఏ. యఫ్. పహారావిమానాలు అరఖాన్ కోస్తాపైపుజెల్లి 7 శత్రు స్టీమర్లను బాంబులతోను మరఫిరంగులతోను దెబ్బతీసెను. ఈ పనులకువెళ్లిన మన విమానాలన్నిక్షేమముగా తిరిగివచ్చెను.

త్రిపోలీదాటి జువరావద్ద పోరాటం

మారెతు దుర్గశ్రేణి సమీపాన బ్రిటిషుసేనలు

ట్యునీసియాలో మిస్డా ఫ్రెంచిసేనల వశమైనది

కైరో, జనవరి 24:—

త్రిపోలీని బ్రిటిష్‌సేన ఆక్రమించి బందోబస్తు చేయుచున్నది. ధ్వంసమైన కట్టడములన్నియు మరమ్మతు చేయబడుచున్నవి. రేవుకూడా భాగుచేయబడుచున్నది.

మారెత్ దుర్గశ్రేణిని బ్రిటిషుసేన సమీపించుట

ట్యునీసియాలో ట్యునీసియా సరిహద్దుల వద్ద మారెత్ లైను అను దుర్గశ్రేణికలదు. ఇది జర్మనుల వశమందున్నది. మారెతులైను వద్దకు బ్రిటిషుసేన సమీపించుచున్నది.

మెడాసైనువరకున్నూ బెన్‌గార్డా నావరకున్నూ, బ్రిటిషు విమానాలు పోవుచు బాంబులు వేయుచున్నవి. సమీపంలోనున్న గెబెలులోనున్న విమానాశ్రయమునుండియే ఇప్పుడు బ్రిటిషు విమానాలు యీ విమాన దాడులను సాగించుచున్నవి.

కాసెల్ జెనిటో బ్రిటిషు హస్తగతమైయున్నది. త్రిపోలికి దక్షిణంగా కొలది మైళ్లదూరంలో కాసెల్ జెనిటోకలదు.

ట్యునీసియాలోనికి బ్రిటిషు అష్టమసైన్య ప్రవేశము

మిత్రసేనల సైనికాధికారి యొకడిట్లు ట్యూనిస్‌లోని ప్రత్యేక విలేఖరితో చెప్పెను.

లిబియాలోనుంచి ముందుకు వచ్చుచున్న బ్రిటిషు అష్టమసైన్యం తాలూకు సైనిక మోటారు శకటములు ట్యునీసియాలో ప్రవేశించినవి.

రామెలుయొక్క జర్మను సైన్యం గేబిస్ ద్వారా చాలావరకు ట్యునీసియాలో ప్రవేశించినది. అచటి జర్మనుసైన్యం మారెతు దుర్గశ్రేణివద్ద స్థిరముగా పీఠము వేసికొని పోరాడవలసియున్నది. ట్యునీసియా సరిహద్దులను దాటి ట్యునీసియాలోకి 70 మైళ్లు పోతే, మారెతు దుర్గశ్రేణి అనబడకలదు. రామెలుయొక్క జర్మనుసేన కొంత నాపలెక్కి సముద్రమీదుగా పోయి త్రిపోలీనుండి ట్యునీసియాలో చేరుచున్నది.

జువారాలో చాలా కల్లోలముగా ఉంది. దానినిబట్టి చూడగా అచటకు బ్రిటిషు అష్టమ సైన్యము చేరుచున్నదని తెలియుచున్నది.

త్రిపోలికి పశ్చిమముగా

త్రిపోలికి పశ్చిమముగా బ్రిటిషుసేన ఇంకా ముందుకు పోయెనని అధికార రీత్యా ప్రకటింపబడెను.

త్రిపోలిటానియా నిట్టచివరకు మిగిలిన ఇటలీవారి రేవు జువారా ఒక్కటే—ఇప్పుడు దానిని బ్రిటిషుసేన మట్టడించి శిబిరములు కాల్చుచున్నది.

(శేష పేజి చూడుడు)

అవష్టంభన పరిష్కారానికి భారతకార్మికపక్షం సూచన

భారతప్రజల కోరికలగూర్చి అన్నిపక్షాలకు ఏకాభిప్రాయము

కలకత్తా, జనవరి 24:—

ఇచ్చట కడచినవారమునుండి సమావేశమగుచున్న భారతకార్మికపక్షం కేంద్రకార్యవర్గంవారు భారత అవష్టంభన పరిష్కారానికి ఈ క్రిందిసూచనలు గావించుచు ఒకప్రకటన చేసిరి:—

ప్రస్తుతం దేశంలో వ్యాపించియున్న విధ్వంసకోద్యమముతో తమకెట్టి సంబంధము లేదని కాంగ్రెసునాయకులు ప్రకటించి కాంగ్రెసువారెవరు దీనితో సంబంధముచు కొనకూడదని ఉత్తరువు గావింపవలెను. కాంగ్రెసు కార్యకర్తలునూ ఉద్యమమును ప్రారంభించి యుండకపోవుటచేత, ఉద్యమముతో సంబంధంయిలేదని ప్రకటించవలసినవారి ప్రతిష్ఠకు భంగముకలుగజాలదు. అనంతరము ప్రభుత్వంవారు కాంగ్రెసునాయకులను వదలివేయవలెను.

అఖిలపక్ష మహాసభ

కాంగ్రెసు నాయకులను విడనవలసిన మీదట అఖిలపక్ష మహాసభ నొకదానిని సమావేశపరుపవలెను. దీనిలో నన్ని పార్టీల వారికి సంపూర్ణమగు ప్రాతినిధ్యముండవలెను. సమష్టిగా యుద్ధమునొనసాగించుటకై అన్ని పార్టీవారును ఒక ఒడంబడికగావించుకొనవలెను. అఖిలపక్ష ప్రభుత్వములో మంత్రులుగా నుండవలసినవారి పేర్లను అందరు కలిసి సూచింపవలెను. మంత్రిమండలివారితో కలిసి యుద్ధము కొనసాగించుటకు గాను దేశములో నన్ని పార్టీలతో కూడిన ఒక ప్రభుత్వ మేర్పడవలె నని అందోళన చేయవలెను.

ఫాసిజమును అంతమొందించుటకు వ్రణాళిక

అక్షరాజ్యములు ఓడిపోవుట నిశ్చయమైనను, మనమే గెలుతుమను భావము ప్రస్తుతం దేశంలో వ్యాపించియున్న ఆత్మసంతృప్తికి కారణము కాగూడదు. ఐరోపాలో రెండవరంగ మేర్పరుపవలెను. బర్మాను ఆక్రమించి భూమిమీద మంచి ప్రాచ్యరాజ్యమైన విజృంభించుటకు గావింపవలెను. వీనితోబాటు ఫాసిజమును త్వరగా నమర్థవంతముగా ప్రజాశక్తి మిత్రమండలివారి కుంచవలెను. ఎందువలననగా, జనసమ్మతమగు పద్ధతిలో, పరిపక్వదశ ప్రజలతోనూ, పోరాటములో యుద్ధములో పాల్గొనుటయు, ప్రపంచ ప్రజలందరికి ఉపకారమగు శాంతి నేర్పరుచుటయు ప్రస్తుతము మన కర్తవ్యములై యున్నవి.

ప్రజాకోరికలు

ప్రజల కోరికలను అఖిలపక్ష సభవారు తమ ఒడంబడికలో స్పష్టము చేయవలెను."

ఆహారసమస్య

నానాటికి అభ్యాన్నములకున్న ఆహార సమస్యను పరిష్కరించుటకు ప్రకటనలో సూచనలు కాని పబడలేదు.

రిజిస్టరులు

స్టాలిను నాయకత్వమున రష్యా వారు పొందుచున్న విజయములకు సభవారు సంతోషము ప్రకటించిరి. రష్యా వీరుల సైన్యధైర్యసాహసము నత్యంతము కొనియాడిరి. తాము సోవియటువారి పక్షమునే యున్నట్లు తెలిసిరి.

ఫాసిస్టు ప్రతికూల శక్తులను నిరువలచేయవలెనని సభవారు తీర్మానించిరి. పంచమవర్ణస్థులకు సభవారు ఖండించిరి. భారతకమ్యూనిస్టు పార్టీని భారత కార్మిక పక్షమునకు గల సంబంధములను సభవారు స్పష్టముచేసిరి. (అ. ప్రె.)

రక్షణ సంఘాన్ని విద్యార్థులు ఏర్పరచుకొనుట

గౌహతి, జనవరి 24:—

ఆసాములో గౌహతిలో కాటను కాలేజీలో వక లెక్చరరుగదిలో యీ మధ్య వక బాంబు పేలినది. అందువల్ల విద్యార్థులలో మిక్కిలి హెచ్చుకుంది సభచేసి వక కాలేజీ రక్షణ సంఘము నేర్పరచిరి. "ఈసంఘమువారు కాలేజి పొత్తులను మాత్రమె కాకుండా ప్రజల జీవితములను గూడ కాపాడవలెను. విద్యార్థులందరును యీ సంఘములో చేరవలెను. ఇటువంటి దుష్కృత్యములను చేసెడి విద్యార్థులను బహిష్కరించవలెను" అనే తీర్మానము ఆ సభలో ఆమోదించబడెను.

ఇండియాకు తంతివార్తలు

సెన్సారులఅవకతవకలు

ఎంపెరుప్రెస్ యూనియను నివేదిక

లండను, జనవరి 24:—

1943 ఫిబ్రవరి నెల 19 వ తేదీన బ్రిటిషు సామ్రాజ్య పత్రికల సంఘమువారి వార్షిక సమావేశము జరుగును. ఆ సభలో రిపోర్టు వార్షికనివేదిక చదువబడును. ఆ నివేదికలో నిటుల వ్రాయబడెను.

"ఇండియాలోనున్న పత్రికలకు [illegible] లో విదేశీయులుగా నున్నవారు [illegible] నుండి ఇండియాలోని పత్రికలకు సంబంధించిన వార్తలను యిండియాలో సెన్సారు [illegible] లు జెంటరుసే ఆ పత్రికలకు పంపిం[illegible] లేదు. చాల అలక్ష్యముగా పంపుచున్నారు. అప్పుడైనను వాటిలో చాల వాక్యములను తీసివేయుచున్నారు. కొన్ని వార్తలను అసలే అందజేయుటలేదు. అని ఈ ఎడిటరులు ఈ సంఘమువారికి తెలియజేసిరి. ఈ సంఘము [illegible] ప్రతినిధులు [illegible] ఈ విషయమై మా సంస్థయు మా సభ్యులు [illegible] లండనులో యిండియామంత్రిగారున్న అమెరికాగారికి తెలియజేసిరి ఇండియామంత్రి యిండియా ప్రభుత్వమువారి నడిగి తెలుసుకొని యిటులు చెప్పెను.

"ప్రస్తుత పరిస్థితిలో సెన్సారు పద్ధతి తొలగించుటకు వీలులేదు. సెన్సారు చేయబడినవాటి నన్నిటిని లండను విలేకరులకు తెలుపుట సాధ్యమగును. ఇండియాలో ప్రజలలో మిక్కిలి హెచ్చుచుండుటకు ప్రపంచములోని యితరదేశముల సమాచారమును [illegible] తెలియవు. [illegible] టిందనో వారికి [illegible] గలుగును. వారు విపరీతాలు [illegible] రు. ఈ వార్తలలో [illegible] సంగ్రామముగా [illegible] పుచున్నాము. [illegible] గానే పంపుచున్నాము. [illegible] కొరవలక్కినవార్తల భాగమును వ్రాసి పంపుచున్నాము" అని [illegible] తనమువాడు వ్రాసిరి.

జపానుపై విజృంభణ

మిత్రమండలివారి సన్నాహములు

న్యూజిలాండు విమానశాఖాధికారి ప్రకటన

వెలింగ్టను, జనవరి 24:—

న్యూజిలాండు విమానశాఖ ప్రధానాధికారియగు ఎ. యల్. మ్యుండోను నేడిట్లు గాను పెసిఫిక్ యుద్ధకార్యకలాపముల నిమిత్తమున పేర్కొనబడినవి.

బ్రిటిషు విమాన శాఖాధికారిగా నుండి యుండిన ఈయను గాయపడుటతో నిట్లు చెప్పెను:—

జపానీయులపై నొప్పు విజృంభణము గావించుటకు సన్నాహములు జరుగుచున్నవనుట నిశ్చయము. ఈ విజృంభణము పగ్గడ, ఎప్పుడు జరుగునో బిరోపాఖండములో అక్షరాజ్యములవారు ఓడింపవలసిన తెలియును. జపాను యుద్ధసామగ్రియు జపాను ఖండములో జర్మనీవారి జలాంతర్గాములపై వారాలసమయము తప్పకుండ లేదు. గాతమమిత్రులు [illegible] అవకాశము గాంచుటవల్ల జపానువారు విజృంభణము జెందునురనుట నిశ్చయము.

మేలయిన రకము



దేశీయమయినది
ప్రపంచములో శ్రేష్ఠమైనదానితో తులతూగును
సరిక్రొత్త డిజైను : బలిష్ఠమయిన ఊక్కు : ఆసాంతము హెచ్చుతగ్గులు లేకుండా తయారుచేయబడినది.

"హిండ్" మీకు కొద్దిశ్రమతో అత్యధికమైనవేగముగా పోవును. ఎంత అందముగా నుండునో అంత దృఢముగా నుండును.

హిండ్ సైకిల్సు లిమిటెడ్.
250. వర్లి, బొంబాయి.
మేనేజింగు ఏజంట్లు:—బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
లోకల్ ఏజంట్లు:—చిమన్‌లాల్ దేశాయ్ అండ్ కో,
సుంకురామచెట్టివీధి, మద్రాసు.

అమ్మకానికి సిద్ధముగ నున్నవి

వెల కాగితము చొప్పున గలిగి, [illegible] కలుపుకొనుట [illegible] గూర్చింపబడినవి. వెల 1-కి పోస్టేజీతోసహా. [illegible] 100-కి [illegible]

పోస్టుబాక్సు [illegible] మద్రాసు.

కావలెను

ఏ రకము డీసెల్ ఆయిల్ ట్రక్కులైనను కావలెను. టైరు స్థితి, ఎంత తక్కువ ఖరీదుకు అమ్మబడునవి. తెలుపుచు వాసికొనుడు. పో. బా. 79, ఢిల్లీ.

ELECTION NOTICE

MR. C. BHANUMURTI (Chennubhotla) B.A., L.T., Retired Headmaster, Tanuku (West Godavari Dt.) solicits the kind support of Registered graduates at the ensuing election to the senate of the Madras University, for which he thanks them in anticipation.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1943-44 సంవత్సరం జిల్లాబోర్డు అధీనములోనున్న లోకల్ ఫండు రేవు వద్ద నుంకములు వసూలు చేయు హక్కులను స్పెషలు ఆఫీసరుగారివలనగాని, వారి అనుమతిపొందినవారివలనగాని 22-2-1943 మొదలు 25-2-43 తేదీలలో వేలము చేయబడును. పూర్తివివరములు కోరువారు కృష్ణా జిల్లాబోర్డు కార్యదర్శిగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

డి. మహాపతి,
కృష్ణాజిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరు.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈ విషయము అందరకును తెలియుచ్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,

వాషింగ్ సోడా - టీ.
సోడా 112 పౌ॥ రూ. 20 టీ, పౌ॥ 1-కి రూ. 0-12-0. కాంపిలు ఉచితము.
GENERAL TRADING CO.,
Ali Umer St., Bombay 3.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - సుఖ - చర్మ - బొల్లి
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘ వ్యాధులకు మొట్టమొదట చికిత్సకని పెట్టి, జనకోటిని రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (తణుకు) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఇండియన్ బ్యాంక్
లిమిటెడ్.
ఫిక్సెడ్ డిపాజిట్లు
హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ దిగువ తెలిపిన రేట్లప్రకారము యివ్వబడును.
1 సం॥కు నాలుకు 2¾%
2 సం॥లు నాలుకు 2½%
సంవత్సరములోపు కాలవ్యవధి గల డిపాజిట్లమీద రేట్లకు వ్రాసి తెలిసికొనవచ్చును.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య బ॥ పంచమి 1943 సం॥ జనవరి 26 మంగళవారం
మ॥ సం॥ రా॥ 11-3 ఉ॥ ప॥ 6-51 వర్జ్యం రా॥ 2-34 మొ॥ 4-2 వ॥
బ॥ షష్ఠి జనవరి 27 బుధవారం
బు॥ మ॥ రా॥ 10-56 హ॥ సా॥ 6-25 వర్జ్యం రా॥ 2-25 మొ॥ 4-1 వ॥

ఆంధ్రపత్రిక
1943-వ సం॥ జనవరి 25 తేది
సోమవారము

ప్రథమ విజయము

పాపువాలో పోరాటము ముగిసినది. అమెరికా, ఆస్ట్రేలియా సేనలు తుదకు జపానుసేనలను పూర్తిగా నిర్మూలించి, ఆ ప్రాంతము నంతను శత్రు రహితము గావించినవి. పసిఫిక్ మహాసముద్రమున జపాను ఈ సంగ్రామారంభమునుండి ఆక్రమించుకొనిన దీవులలో, మిత్రసేనలు పూర్తిగ తిరిగి స్వాధీన మొనర్చుకొనుట కిదియే ప్రథమము. దీనితో ఆస్ట్రేలియాకు కొంతవరకు శత్రు భయము తీరగలదు.

మెకార్థరుసేనాని సూచించినటుల, దక్షిణ పసిఫిక్ నందలి ఈ ప్రథమ విజయమునకు, మిత్రమండలి విమానబలాధిక్యతయే ప్రధాన కారణము. మొదటి నుండియు గూడ అమెరికను అధికారులు, నౌకాదళముతో బాటు, విస్తారమగు విమానబలముల గూడ నిచట కేంద్రీకరించిరి. జపాను, తగినంత విమానదళము సీ రంగమునకు పంపజాలకపోయినది. సముద్రభాగములపై ఉభయపక్షములకును జరిగిన నౌకాయుద్ధములందు, అమెరికను విమానబలముల జాడికి నిలువజాలక జపాను నౌకాదళ మనేక సమయములలో విశేషమగు నష్టములకు గురియై, తుదకు రంగమునుండి ఉపసంహరించుకొనవలసినచ్చెను. పాపువా యందలి తమ సేనలకు సహాయ మంపుట గూడ జపాను నౌకాదళమునకు కష్ట మయ్యెను. భూభాగములపై జరిగిన సైనిక పోరాటములయందు గూడ, అమెరికను విమానములు, మిత్రసేనలకు సంపూర్ణమగు రక్షణ యొసగుటయె గాక, జపాను సేనలను నిరంతరము అగ్నివర్షమునకు గురిచేసి చెల్లాచెదరు గావించి, మిత్రసేనల పురోగమనము సులభతర మొనర్చెను. జపాను సైనిక దళములు పలు సమయములలో, ఏ విధ మగు విమాన రక్షణయును లేకుండ పోరాడవలసివచ్చెను. దీనినిబట్టి, ఇకమీద పసిఫిక్ సముద్ర ప్రాంతములలో జరుగు పోరాటములు విమానదళాధిక్యతపై నెంతవరకాధారపడునో యూహించుకొనవచ్చును.

కాని, ఈ సందర్భమున గమనింపవలసిన విషయ మింకొకటి గూడ గలదు. అది జపాను సైనికుల అకుంఠితమగు కృతనిశ్చయము. న్యూగినీ దీవిలో స్వల్పవిస్తీర్ణ మగు పాపువానుండి, జపానీయులను వెడలగొట్టుటకు నాల్గు నెలలకుపైగా పట్టినది. ఈ పురోగమనమున "ప్రతి వదరపు గజపు భూభాగమునకును పోరాడవలసినచ్చెను" అని మిత్రసైనికాధికారులే దెలుపుచున్నారు. పాపువాయందు గల, జపానీయులు దానిని మేము కోల్పోము; బ్రిటిషు సామ్రాజ్యాన్ని దివాలా తీయించేందుకై నేనీ ప్రధాని పదవిని స్వీకరించలేదని' మొన మొన్న చర్చిల్‌గారన్నమాటలకూ ఈ 'సత్యసూత్రా'నికీ సాపత్యమెక్కడ?

రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గంలోని పదిహేనుగురు సభ్యుల్లో 11 మంది భారతీయులేనని, కార్యనిర్వాహకవర్గంలోని అధికసంఖ్యాక నిర్ణయానికి రాజప్రతినిధి బాధ్యుడనీ, ఈ నిర్ణయాన్ని తోసిపుచ్చే అధికారం రాజప్రతినిధి కున్నప్పటికీ 1879 నుంచి దీని నెప్పుడూ చలాయించలేదనీ మరొక 'సత్యసూత్రం.' కార్యనిర్వాహక వర్గంలో పదకొండుమంది భారతీయులేవున్నా, ప్రభుత్వానికి కీలకాలైన యుద్ధశాఖ, ఆర్థికశాఖ, దేశాంగశాఖ, యుద్ధ రవాణాశాఖలు నాలుగూ నల్గురు బ్రిటిషు సభ్యులచేతుల్లోవున్న సంగతిని మధ్యపరచటానికి సాధ్యమా? అంతేకాదు. అసలీ పదకొండుగురు భారతీయసభ్యుల సమర్థతా సమర్థతల మాట ఏమైనా, వీరందరూ రాజప్రతినిధి నియామకులే గాని ప్రజాప్రతినిధులు కారే, వీరి నిర్ణయాలకూ ప్రజాభిప్రాయానికీ పొందిక యెక్కడ? ఇలాంటి మెజారిటీ నిర్ణయానికి రాజప్రతినిధి బద్ధుడనటంలో అర్థమేమి? బ్రిటిషు ప్రభుత్వానికీ, బ్రిటిషురాజుకూవుండే సంబంధమే భారత జాతీయ ప్రభుత్వానికీ రాజప్రతినిధికీ వుండవలెనని గదా కాంగ్రెసువారు కోరిందన్నీ, క్రిప్సు ఆదిలో అంగీకరించాడన్నట్టు బయట పడిందన్నీ, 1879 నుంచీ రాజప్రతినిధి యెన్నడుగానీ తన కార్యవర్గసభ్యుల నిర్ణయాలకు జవదాటలేదన్నప్పుడు, బ్రిటిషు ప్రభుత్వంవారు కాంగ్రెసు కోరికనెందుకు మన్నించలేదు? కార్యవర్గ సభ్యులలో నామ మాత్రులుగ 11 మంది భారతీయులున్నారేగాని రాజప్రతినిధియే నేడు భారతదేశానికి ఏకచ్ఛత్రాధిపతియైన నియంత అన్న విషయం పసిబాలుడైనా గ్రహించలేడా?

1921 నుంచి ఇండియా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూవున్నదన్నది మరొక 'సత్యసూత్రం.' భారతదేశంకోసం ఏటేటా చేయబడే ఖర్చులో ఎక్కువ మొత్తంపైన భారత శాసనసభకు అధికారం లేదు. ఆదాయానికిగాని, వ్యయానికిగాని ప్రధానసూచన లేవైనా ముందు ఇండియా కార్యదర్శి అనుమతి గొనదగదే భారతప్రభుత్వం ప్రవేశపెట్టటానికి అధికారంలేదు. టారిఫుల నిర్ణయాధికారమైనా భారతదేశానికి సంప్రదాయరూపంగా సంక్రమించవలసిందేగాని శాసనరూపకమైన హక్కుగాదు. ఇందుకైనా భారతప్రభుత్వమూ, భారత శాసనసభా ఏకీభవించడం అవసరం. ఈ విధంగా ఏకీభావం కుదిరినప్పుడు కూడ 'బ్రిటిషు సామ్రాజ్యం యొక్క అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలనుపోషించేందుకుగానీ, బ్రిటిషు ప్రభుత్వం బద్ధమైవుండే ఆర్థిక నిబంధనల హేతువుచేగానీ ఇండియా కార్యదర్శి ఈ నిర్ణయాలను నిరాకరించవచ్చునని' జాయింటుపార్లమెంటరీ కమిటీవారు సూచించారు. బ్రిటిషు ప్రభుత్వంవారు తమ స్వప్రయోజనాన్ని యోచించి తమ సామ్రాజ్య దేశాలకు నిర్ణయించే సుంకపు రేట్లను మార్చటానికి భారతప్రభుత్వానికిగాని, భారత శాసనసభకుగాని అధికారంలేదు. ఇన్ని మినహాయింపులతో ఇన్ని సంరక్షణలతో బంధింపబడిన ఈ 'ఆర్థిక స్వాతంత్ర్యం' ఇండియా ఇన్నేండ్లు అనుభవించుతూకూడా ప్రపంచంలో కెల్లా గర్భదారిద్ర్యాన్ని అనుభవిస్తూ, నూటికి పదుగురైనా అక్షరాస్యులు లేకుండా వుండటంలో ఆశ్చర్యం లేదు.

'ఎల్లకాలం కొందరిని మోసగించవచ్చు. కొంతకాలం అందరినీ మోసగించవచ్చు. ఎల్లకాలం అందరినీ మోసగించడం ఎవ్వడి తరం కాదు.' ఇదీ ఒక సత్యసూత్రం.

ప్రథమ విజయము

వేలకుమించిన జపాను సైన్యమున తుదకు 117 మందికంటె యెక్కువ మంది ఖైదీలుగ పట్టుబడలేదు. మిగిలినవారందరు, పోరాటములందే తమ ప్రాణముల త్యజించిరి. ఇట్టి దృశ్య మితరప్రాంతములయందు గాంచగల్గుట చాల అరుదు. గ్వడాల్ కెనార్ దీవియందు అమెరికను సేనలు అధికతర మగు ఆయుధ సంపత్తితోను విమానబల సహాయముతోడను ఆరునెలలుగా పోరాటము సాగించుచున్నవి. కాని ఇంకను జపానుసేనల నచటనుండి పూర్తిగ తరిమివేయ గలుగలేదు. దీనినిబట్టి పసిఫిక్ రంగమున మిత్రమండలి కార్య మెంత అనల్పమైనదో, జపానుసైనికయంత్రమును నిర్మూలించుట కెంత ప్రయాసమగు ప్రయత్నము లవసరమో వేరుగ చెప్పనక్కరలేదు.

సత్యం వేరిట?

"ఇండియాను గురించి 50 యథార్థాలు." అమెరికాదేశంలో ప్రచారం నిమిత్తం బ్రిటిషుప్రభుత్వ శాఖవారు ప్రచురించిన ఒక చిన్న పుస్తకం యొక్క శీర్షిక యిది. ఈ పుస్తకంలోని 'యథార్థ' విషయాలను ఒక్కతూరి పరిశీలించినట్టయితే భారత పరిపాలనా విషయంలో బ్రిటిషు ప్రభుత్వం తమ దుశ్చరిత్రాన్ని కప్పిపుచ్చటానికి, తమ పరోపకార పారీణతను అమెరికాదేశ ప్రజలకు నచ్చజెప్పటానికి ఎన్నెన్నిపాట్లు పడవలసివస్తున్నదో విశదమైతీరుతుంది. 'ఉపన్యాసకులకు సూచనలు' (Notes for speakers) అను పేరుతో బ్రిటిషు మంత్రివర్గంవారు ఇదివరలో ఒకమాటు ఇలాంటి కరపత్రాన్నే ప్రచురించి భారతదేశం విషయమై ఘోరమైన అసత్యాలను, అర్థసత్యాలను, అభూతకల్పనలను వ్యాపింపజేశారు. ఈ కరపత్రాన్ని గురించి భారతదేశంలో తీవ్రమైన ఆందోళన బయలుదేరిన పిమ్మట బ్రిటిషు మంత్రివర్గంవారు దానిని ఉపసంహరించుకున్నారు. అంతటి నుంచైనా బ్రిటిషు ప్రభుత్వంవారిక ఇట్టి దుష్ప్రచారానికి దిగరని ఆశించినవారికి మళ్లీ ఈ అనర్థం ఈ పుస్తకం ద్వారా ఈ విధంగా తలయెత్తినందుకు ఆశాభంగం కలిగి తీరుతుంది.

ఈ పుస్తకంలో యేకరువుపెట్టబడిన యాభై 'సత్యసూత్రాల'లోని అసత్యాన్ని చిలికి పైకి తీయటం సులభమే గాని స్థల సంకోచంచేతమే మిన్న డాపనికి పూనుకోటం లేదు. పైగా, ఈ యాభైసూత్రాలను శ్రమకోర్చి, సేకరించి, యేర్చికూర్చి, ప్రపంచానికి సమర్పించిన ఆ 'నిత్యసత్యవ్రతుని' కంటే భారత ప్రజలూ, అమెరికను పౌరులూ బుద్ధిమంతులనే మా నమ్మకం. అందుచేత ఇందులో నిజ మెన్ని పాళ్లో అబద్ధ మెన్ని పాళ్లో వీరు గ్రహించలేకపోరు. ఐనా, మచ్చుకు నాలుగైదు 'సత్యాల'ను మా పాఠకులకు నివేదిస్తున్నాం.

యుద్ధానంతరం భారతదేశానికి సంపూర్ణ స్వపరిపాలన వాగ్దానం చేయబడిందనీ, ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్తులో వుండవలెననన్న నిర్బంధమేమీ అందులేదనీ ఈ పుస్తకంలోని మొదటి సూత్రం. ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం అబ్బటానికి ప్రస్తుతంలో యుద్ధమొక్కటే అభ్యంతరమైనట్టయితే యుద్ధానంతరం యూరపుదేశాలన్నిటికీ వర్తించగల 'అట్లాంటికి' ప్రణాళిక ఇండియాకు మాత్రం మినహాయించబడటం ఎందుకనీ? 'మాకున్న

టిఖారెట్స్కు వంకకు సోవియటు సేనలు

కాకసను పడమటిభాగములో పోరాటము

ఖార్కోవు కుర్స్కుల మధ్య సోవియటు విజయము

మాస్కో, జనవరి 24:—

కాకసను తూర్పుభాగము రష్యనుల వశమగుటవల్ల కాకసనుకు పడమటి భాగములో యుద్ధము జరుగుచున్నది. ఇక్కడ క్రాస్నాడారు టిఖారెట్స్కులు రష్యనుల ముఖ్యలక్ష్యములు.

కాకసనులోని తమసేవల నన్నిటిని కాకసను పడమటిభాగమున క్యూబాన్ రాష్ట్రములోనికి మరలించినట్లును అచ్చట యుద్ధము సాగుచున్నట్లును జర్మనుప్రకటన ఒప్పుకొనుచున్నది.

టిఖారెట్స్కుకు ఒత్తిడి

మాస్కో, జనవరి 24:—

రాస్టావు - మజ్దాకు రైలుమార్గమును, స్టాలిన్‌గ్రాడు - క్రాస్నోడారు రైలుమార్గమును కలియుచోటు అగు టిఖారెట్స్కుపైకి రష్యనుసేనలు త్రోసికొని వచ్చుచున్నవి. స్టాలిన్‌గ్రాడు - క్రాస్నోడారు రైలుమార్గమున సాల్స్కుకు 20 మైళ్లు దక్షిణమున గురువారం రష్యనుల వశమైన రాజ్యాల్లో టిఖారెట్స్కుకు 75 మైళ్ల ఉత్తరము.

ఆర్మవీరునుండి పెద్దరష్యనుసేన మజ్దాకు - రాస్టావు రైలుమార్గమువిూదుగా క్రాపాట్కిను వంకకు పోవుచున్నది. క్రాపాట్కినుండి 40 మైళ్ల ఉత్తరముగా పోయిన టిఖారెట్స్కు తీసలను.

క్రాపాట్కిను ప్రాముఖ్యం

క్రాపాట్కినకు ఈ సేనవల్లనే కాక మరొక రష్యనుసేనవల్ల కూడ ఆపాయము మేర్పడుచున్నది. నాగాషీలాచ్స్కినుండి ఈ రెండవ రష్యనుసేన 20 మైళ్ల ప్రయాణముచేసి చేరుకొన్న ఇజోబిల్నయా, క్రాపాట్కినకు 60 మైళ్ల దూరము మాత్రమే.

మజ్దాకు - రాస్టావు రైలుమార్గమువిూద టిఖారెట్స్కుకు దక్షిణముగా నున్న ఈ క్రాపాట్కిను క్రాస్నోడారు - స్టాలిన్‌గ్రాడు రైలుమార్గమునకు 50 మైళ్లదూరము.

మెయికోపు పెట్రోలుగనులను జర్మనీ కోల్పోవునా?

ఆర్మవీరునుండి మెయికోపు పెట్రోలుగనుల వరకు చిన్న బ్రాంచి రైలుమార్గములు కలవు. ఆ రైలుమార్గమువిూదుగా పైరులిగా రష్యను పురోగమనము సాగుచున్నది. కాకసను పర్వత ప్రాంతమునుండి వేరొక రష్యను సేన మెయికోపుకు 75 మైళ్ల ఆగ్నేయముగా నున్న అప్షాన్‌ను గూడ చేరుకొనగా మూవవరష్యనుసేన మెయికోపుకు 55 మైళ్ల ఈశాన్యమున ఒక స్థలమును చేరుకొన్నది.

ఆర్మవీరువద్ద 600 మంది శత్రుసైనికులు హతులైనవి లెక్కతేలినది. చాలమంది ఖైదీలుగా చిక్కిరి.

క్రాస్నయా పోలియానా, నొవోమిటలోవస్కాయా, బెజోప్స్కాయా, కాస్నో-ఓక్త్యాబ్రిస్కీ, కాపెస్కాబాడ్స్కాయా, కాస్కెర్సెన్స్కాయా లు త్రోసికొనబడినట్లు రష్యను ప్రకటనలో కలదు.

రష్యనుసేన శౌర్యము

ఇచ్చట రష్యనుల వీరావేశము వర్ణింపనలవికాదు. ఆర్మవీరు బయట గల క్యూబాన్ నదివిూద వంతెన పరచువరకు ఊరకుండక, వీరుమంచుగడ్డలతో నిండియున్న ఆ నదిని ఈది ఆర్మవీరులో అడుగుపెట్టిరి.

జర్మను సేన చుట్టుముట్టబడుట తప్పదు

కాకసనులోని శత్రుసేన యూపస్తు క్యూబాన్ ప్రదేశములోనున్నది. సాల్స్కునుండి బ్రాంచి రైలుమార్గంవిూదుగా పడమరగా రాస్టావునకుగల స్థలములను రష్యనులు పట్టివేసినచో ఈ శత్రుసేన తప్పించుకొని బయటపడుటకు వీలుండదు.

రష్యను ప్రధానసేనకు, దొంగచాటుగా పోరుచున్న రష్యను సైనికదళము లనేక విషయములతోడ్పడుచున్నవి.

క్యూబాన్ ప్రదేశములో వీలైనంత ఎక్కువ శత్రుసేనను నాశనముచేయుటకు రష్యనులు పరమోత్సాహముతో విజృంభించుచున్నారు. ఇచట శత్రువుయొక్క స్థితి నానాటికి తీసికట్టుగా నున్నది.

రాస్టావు రంగం

మజ్దాకు-రాస్టావు రైలుమార్గమును, క్రాస్నోడారునుండి బయలుదేరి ఉత్తరముగాపోవు ఒక బ్రాంచి రైలుమార్గమును రాస్టావుకు సమీపమున దక్షిణమున కుర్చెవస్కయూవద్ద కలసికొనును. కుర్చెవస్కయూను స్వాధీనపరచుకొనుట, రష్యనులలక్ష్యము. ఇది టిఖారెట్సుకు 50 మైళ్ల ఉత్తరం. పడమరగా సాల్స్కునుండి రాస్టావుకు పోవు బ్రాంచి రైలుమార్గమున సెలీనాను రష్యనులు స్వాధీనపరచుకొనిరి. ఇది రాస్టావుకు 90 మైళ్లకన్న ఇంకను తక్కువ దూరము. ఇచ్చట జర్మనుల తిరుగుబాటులు ఏమాత్రమును ఫలప్రదము కాలేదు.

సాల్స్కుకు 25 మైళ్ల వాయవ్యమునను రాస్టావుకు 75 మైళ్ల దూరమునను గల త్రైగాంటును రష్యను లాక్రమించుకొనిరి.

రాస్టావు ప్రాముఖ్యము

కాకసులోని శత్రుసేన మజ్దాకు - రాస్టావు రైలుమార్గమువిూద రాస్టావు చేరి అచ్చటినుండి పారిపోవుటకుమాత్రమే వీలున్నది. రాస్టావును ఈలోగా రష్యనులు స్వాధీనపరచుకొనునో ఆ అవకాశము పూర్తిగా తొలగిపోవును.

స్టాలిన్‌గ్రాడు రంగం

స్టాలిన్‌గ్రాడులో తమరక్షణ శ్రేణులను రష్యనులు ఛేదించినట్లు జర్మను ప్రకటన ఒప్పుకొనెను.

రష్యనునుండి తప్పించుకొని ఎట్లయినను గుమేనియా చేరుకొను మార్గమున్నదా అని గుమేనియను సేనలు యోచించుచున్నవి. నాటి సమరోత్సాహము వచ్చినది.

స్టాలిన్‌గ్రాడు నగరము త్వరలో రష్యనులు రహితమగునని అచ్చటి రష్యను కమాండరు యగు రాకాసావిస్కీగారు స్టాలినకు తంతి పంపిరి.

వరోనెజు రంగం

వరోనెజు రంగమున స్టారోబెల్స్కు పట్టణమును పట్టుకొనినట్లు రష్యను ప్రకటన తెలుపుచున్నది. ఇది లిసిచాన్స్కుకు 38 మైళ్ల ఈశాన్యము. ఇక్కడనుండి వాల్యూకీకి రైలుమార్గములకలవు. యూక్రేనులోని ఖార్కోవు వైపు రష్యనులు విజృంభించుచున్నది, వాల్యూకీనుండియే.

ఖార్కోవు కుర్స్కులమధ్య రష్యను విజయం

వరోనెజురంగ ఉత్తరభాగమునుండి ఖార్కోవు కుర్స్కులవంకకు రష్యను పురోగమనమునకు విఘ్నము కలుగలేదు. ఖార్కోవు-కుర్స్కుల మధ్యగల బియల్గొరోడుకు 15 మైళ్ల దూరమున నున్న వాలూకీనా వాక్కులోని జర్మను సేన ధ్వంసమైనది. ఆపట్టణము రష్యనుల వశమైనది. బుడెన్నో పట్టణముగూడ లొంగిపోయెను. ఈ చలికాలంలో ఎంత వెనుకకు పోయినను కనీసం ఖార్కోవు కుర్స్కులవద్దనైన నిలువబడవలెనని జర్మను లనుకొనిరి. కాని అదికూడ సాధ్యపడునట్లు తోచదు.

చలికిత్రవ

చలి మంచు చాలా తీవ్రముగా నుండుటవల్ల రోడ్లమీద రైల్వే జంక్షనులవద్దనే గాని వేరెచ్చటను యుద్ధము జరుగుటలేదు. చేతనైనంతవరకు శత్రువు పోరి వెనుకకు తగ్గుచున్నాడు.

శత్రు విమానస్థావరం

జనవరి 23 వ తేదీతో ఆఖరైన వారంలో 152 శత్రువిమానములుకూలెను. 75 రష్యను విమానములు కూలెను.

శత్రు నౌకానష్టము

జెరెంట్సు సముద్రంలో శత్రువైనిపలను పడ్డయిలను కొనివచ్చు నావలు ముంచినవి.

రేపనింగు కూడదని మేయరు అభిప్రాయం

మదరాసు, జనవరి 25:—

మదరాసు మేయరు తాతులింగనుడల్యారుగారు ఆదివారం బ్రహ్మసమాజంలో జరిగిన యువజన సభ యందుపన్యసించుచు, ప్రతివారును వస్త్రములు, ఆహార సామాగ్రులను మితంగా కొనుచుండుట మంచిదే గాని, ప్రతివారు యింతకుమించి కొనరాదని విధించు తేవనింపుపద్ధతి మంచిదికాదని తెల్పిరి.

"శత్రుబాంబులు పట్టి చికాకుచేయుటకే"

సర్ జ్వాలా ప్రసాదుగారి హెచ్చరిక

ఢిల్లీలో సివిలు డిఫెన్సు సభలో ప్రసంగం

ఢిల్లీ, జనవరి 25:—

శేషుదయం యినుట ప్రారంభమయిన సివిలు డిఫెన్సు సభాప్రారంభోపన్యాసము నొసంగుచు, ఇండియా ప్రభుత్వసభ్యులు సర్ జె. పి. శ్రీవాస్తవగారు ఏ. ఆర్. పి. సమస్యలు కలకత్తా విమానదాడి ఫలితాలు, యుద్ధపరిస్థితుల మార్పునగూర్చి చర్చించిరి.

ఏ. ఆర్. పి. ఏర్పాటులు

"యుద్ధపరిస్థితులు యింకా అనుకూలంగా మారినవి. కనుక లోభాగాలలోనున్న ప్రాంతాలందు విమానదాడి జరిగే అవకాశం లేనిచోట్ల ఏ. ఆర్. పి. ఏర్పాటులు తగ్గించినను తగ్గించవచ్చును. కాని యింతబాగ శిక్షణపొందిన విశేషం ఖర్చుతో కష్టంతో తయారుచేయబడిన శుశిక్షితులు గల సర్వీసును వెడగొట్టరాదు. వీరిని సంఘసేవ, దేశంలో భద్రత కాపాడుటకు ప్రత్యేకంగా పని చేయించవచ్చును. విమానదాడికి సంబంధించిన రక్షణ కార్యాలు చేయడానికి తగినపని వారికి లేనపుడు వారి కొనువటి ప్రత్యేకపనులు లొప్పగించవలెననువిషయం యీ సభవారు సలహా చేయవలెను.

శత్రువిమానదాడుల ఉద్దేశం

"విమానదాడి భయంవలన నగరాలు విడిచి పారిపోయేవారికి సౌకర్యముల గూర్చి గూడ యోచించవలెను. వీరు తమంతతాము పోతున్నారు. పోవాలను బలవంతంలేదు. ఈ సందర్భమున కలకత్తా అనుభవం గూర్చి తెలుసుకొనుట అవసరమని. శత్రువులు కేవలం భయపెట్టుటకే విమానదాడులు జరిపెదరు. ప్రజలు భయపడి, ముందుగతి తెలుసుకోక పనులు మానుకొని పారిపోయినచో శత్రువు యొక్క ఉద్దేశము నెరవేర్చినవారగుదురు. అందువలన [illegible] నిలచియున్నవారికిని యుద్ధకృషికి సహకారులుగజేసినవారగుదురు. అనవసరంగా అధికంగానున్న సంఖ్య ఖాళీచేసినా చేయవచ్చును. కాని అవసరమయిన వారెవరో అనవసరమయిన వారెవరో తెలుసుకొనుట కష్టం.

న్యూసెన్సు చర్య

"కలకత్తాలో బాంబులవలన చాల తక్కువ నష్టంకలిగినది. కాని శిశంబరులో పారిపోయినవారు అనుచితమయిన పనిచేసి నాలనష్టపోవుటకు పాలయిరి. చుంకింగు నగరంలో బాంబులవలన విశేష నష్టంకలిగియి బ్రజలందరు కలుగుచున్నను ప్రజలు పారిపోలేదు. బాంబులు నిత్యకృత్యంగాజరిగే న్యూసెన్సు చర్యగనెంచి వారు లక్ష్యపెట్టకుండా నున్నారు. మనం అట్లావుండేటుండలిది. ప్రజలకు మీరంతా అటువంటి ధైర్యంకలిగింపి "సివిజనస్ ఫ్రంటు" తయారుచేయాలి. సివిలు ప్రజల రక్షణ విషయమున ప్రజలసహాయం ఎక్కువగ బడయుటట్లో ఈ సభవారు యోచించి ప్రభుత్వానికి సలహాచేస్తారు. ప్రభుత్వోద్యోగులు ఉద్యోగనేతలును కలిసియున్న ఈ సభవారు సలహాచేసినచో సివిలు రక్షణవిషయమున సమష్టివిధానం నిర్ణయింపవచ్చును."

ఏ. ఆర్. పి. సర్వీసులో ప్రజలు ఎక్కువగ చేరనందుకు పర్. శ్రీవాస్తవగారు విచారం తెలిపిరి.

ఇండియాగూర్చి బ్రిటిషు ప్రజాభిప్రాయం

రాజకీయాలతో తనకే ప్రసక్తి లేదని జామ్‌షాహెబు ప్రత్యుత్తరం

కరాచి, జనవరి 24:—

ఇండియాప్రజల అంతిమాశల విషయమై బ్రిటిషు ప్రజాభిప్రాయం యేలాగున్నదని ఇంగ్లాండునుండి శేషక్కడికి తిరిగివచ్చిన నవనగరు జామ్‌షాహెబుగారిని అడిగినయే విలేకరులకు ప్రతినిధి అడుగగా తన పని యుద్ధకార్యకలాపాలతో మాత్రమే సంబంధించినదనియు రాజకీయ సమస్యలతో తనకు సంబంధము ఉండలేదనియు చెప్పిరి.

ఇల్లాయాలో ప్రస్తుతము యుద్ధమున యేవిధమయిన విజయం పొందినప్పటికీ యోచన తప్పదనే నమ్మకం లేదని వారు చెప్పిరి.

తన తండ్రి నవాబుగారు ఇండియా నుండి వెళ్లి భారతదేశానికి వచ్చుటకు అటు స్థితి తనదనియు ఇంగ్లాండులో భారతీయులైన కులు బాగున్నారనియు చెప్పిరి.

సరాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

స్టాకిస్టులు & మాన్యుఫాక్చరర్లు

రసాయనములు, ఖనిజములు, సుగంధద్రవ్యాలు, అవసరమైన మూలికలు, ఏరువులకు

R. S. KOTHARY & COMPANY

7, Karbala Mohammad Str.

Calcutta : Cable : Overmatch :

కావలిగ్నిరసాయనం

మూత్రములో పోయెడి శుక్రమును నిలిపి పలుంచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములకి, వీర్యవృద్ధి, రతిదారఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/- పోస్టేజీ- వి.ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

ఇతర రైల్వేలకును, ఈ రైల్వేయందుగల స్టేషనులకును, రవాణాచేయుట యందు పనికిరాకపోయిన నెం. 20899/81, 20899/84, 20899/85 నెంబర్లు గల ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గూడ్సు 'టుపే' రసీదులు ప్రయాణం స్టేషనుకు పంపియేయబడిన నెం. 20899 రసీదు పుస్తకములోనుండి కనబడుటలేదు. యీ పైన తెలిపిన నెంబర్లుగల ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే 'టుపే' రసీదు ఫారములను ఎవరికీ యివ్వబడ్డని యెడల యివి అక్రమముగా వెచ్చించబడవైనది.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

